# <u>ఎన్.టి.ఆర్. జిల్లా పోలీస్ కమిషనర్ వారి కార్యాలయము, విజయవాడ.</u>

**<u>పత్రికా ప్రకటన.</u>** **తేదీ.<u>31.10.2025.</u>**

## <u>పదవీ విరమణ పొందిన ఆర్.ఎస్.ఐ.ఎం.వి.వి.రమణ గారికి ఆత్మీయ వీడ్కోలు</u>

సుదీర్ఘ కాలం క్రమశిక్షణతో, బాధ్యతాయుతంగా విధులు నిర్వహించి, పదవి వీరమణ పొందడం అభినందనీయం.

ఇన్ని రోజులు చట్టాలకు అనుగుణంగా విధులు నిర్వహించారు, మనమంతా ఒకే పోలీసు కుటుంబం.

పోలీసు డిపార్ట్మెంట్ లో ప్రజా సేవకే మీ సమయం, శక్తి అన్ని వినియోగించినందుకు డిపార్ట్మెంట్ తరపున ధన్యవాదాలు.... అడ్మిన్ డి.సి.పి. శ్రీమతి కె.జి.వి.సరిత ఐ.పి.ఎస్. గారు.

ఎన్.టి.ఆర్.జిల్లా నగర పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఉద్యోగ బాధ్యతలు నిర్వర్తించి, కర్తవ్య నిర్వహణలో చిత్తశుద్ధి, అంకిత భావంతో పోలీస్ శాఖ ద్వారా ప్రజలకు విశిష్ట సేవలందించి ది.**31.10.2025** తేదిన పదవీ విరమణ చేసిన ఆర్.ఎస్.ఐ. శ్రీ ఎం.వి.వి.రమణ గారికి పోలీస్ కమీషనర్ వారి కార్యాలయం నందు పోలీసు కమిషనర్ శ్రీ ఎస్.వి.రాజ శేఖర బాబు ఐ.పి.ఎస్. గారి ఆదేశాల మేరకు అడ్మిన్ డి.సి.పి. శ్రీమతి కె.జి.వి. సరిత ఐ.పి.ఎస్. గారు, ఇతర పోలీస్ అధికారులతో కలిసి సుదీర్ఘకాలం పాటు పోలీస్ శాఖ ద్వారా ప్రజలకు సమర్ధవంతమైన సేవలు అందించినందుకు గాను పదవీ విరమణ చేసిన అధికారులను అభినందించి పోలీస్ మర్యాదలతో శాలువాలతో సత్కరించి ఆత్మీయ వీడ్కోలు పలికినారు.

పదవీవిరమణ పొందిన వారి వివరాలు :

(1) శ్రీ ఎం.వి.వి. రమణ రిజర్వ్ సబ్ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీసు సి.ఏ.ఆర్.

ఈ సంధర్బంగా డి.సి.పి. గారు మాట్లాడుతూ... పధవీ విరమణ చేస్తున్న ఆర్.ఎస్.ఐ. శ్రీ ఎం.వి.వి.రమణ గారికి వారి కుటుంబ సభ్యులకు ధన్యవాధములు

తెలియజేశారు. ఈ నేపధ్యంలో వారి కుటుంబ సభ్యులను ఆత్మీయంగా పలకరించి వారి యోగక్షేమాల గురించి తెలుసుకున్నారు. వారితో మాట్లాడుతూ ఇప్పటి వరకు 24 గంటలూ ఉద్యోగ వీధి నిర్వహణలో బాగంగా చాలా బిజీగా గడిపారు. ఇప్పటి నుండి ఒక్కసారిగా ఖాళీ అయితే చాలా ఇబ్బందిగా ఉంటుంది కనుక అధ్యాత్మిక పరంగా వెళ్లడమో లేధా ఏదో ఒక వ్యాపకం చూసుకోవాలి అని అన్నారు. ఆరోగ్యమే మహాభాగ్యం అని ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా జీవించాలని తెలియజేశారు. అనంతరం వారిని అభినందించి పోలీస్ మర్యాదలతో శాలువాలతో సత్కరించి ఆత్మీయ వీడ్కోలు పలికినారు.

ఈ కార్యక్రమంలో అడ్మిన్ డి.సి.పి.శ్రీమతి కె.జి.వి.సరిత ఐ. పి. ఎస్. గారితోపాటు, డి.సి.పి. శ్రీ ఎస్.వి.డి.ప్రసాద్ గారు ఎ.ఆర్.ఏ.డి.సి.పి. శ్రీ కె.కోటేశ్వర రావు గారు, ఎన్.టి.ఆర్ జిల్లా పోలీస్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ ఎం. సోమయ్య, అసోసియేషన్ సంఘ సభ్యులు మరియు అధికారులు, సి.పి.ఓ. సిబ్బంది, పోలీస్ కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

*** * ***